# అను'మానం'

కురంగపాణి ఒక ఇంజినీరు. కుముద్వతి ఐదేళ్ల కిందట అతనికి అర్ధాంగి అయింది. దేశపు జనాభా పెరుగుదలకి తన వంతు కృషిగా ఇద్దరు పిల్లల్ని వుత్పత్తి చేసేక, కుముద్వతికి ఎర్ర త్రికోణం అమలు చేయించేడు. ఉద్యోగం చేస్తున్న మొగాడు ఉదయం పదింటికి ఆఫీసుకెళ్లి సాయంత్రానికి ఇల్లు చేరుకుంటాడు. భార్య చిరునవ్వుతో పలకరించి, మంచినీళ్లిచ్చి, సేదదీర్చి, తరువాత కాళ్లూ చేతులూ మొహం కడుక్కున్నాక కాఫీ యిస్తుంది. గృహిణి చేత సేవలు పొందే భాగ్యం కురంగపాణికి లేదు. ఇంటివద్దనే ప్రాక్టీసు. "ఇచ్చట ప్లానులు, ఎస్టిమేట్లు వేయబడును" అనే బోర్డు వేలాడుతూంటుంది.

ఆఫీస్-కమ్-రెసిడెన్స్ అవడం వల్ల కుముద్వతికి విసుగు! "ఏంవోయ్ రెండు కాఫీలు. రెండు టీలు. అందులో ఒకటి చప్పటిది!" అని ఆర్డరు చేస్తూంటే కుముద్వతికి చిరాకు. "చిరాకుపడితే ఎలాగ? బిజినెస్ ఎట్రాక్టు చేయడానికి అవో ట్యాక్టిక్సు. మనకొచ్చిన బిజినెస్‌లో ఆ కాఫీ టీల ఖర్చు కలిసే వుంటుంది" అని సముదాయిస్తాడు కురంగపాణి.

ఒకనాటి ఉదయం కుముద్వతి, భర్తకి పని పురమాయించింది – "అలా బొంకులదిబ్బకెళ్లి కూరగాయలు, అల్లం, కరివేపాకు పచ్చిమిరపకాయలు పట్రండి. ఎప్పుడూ నేనేనా వెళ్లడం? ఆడది తిరిగి చెడింది, మొగాడు తిరక్క చెడ్డాడని సామెత. రోజూ ప్లాన్లు గీసుకుంటూ ఎంతకని కూర్చుంటారు?" అంది. ఆ గొంతుకలో కటువు! విసుగు! నిరసన!

కురంగపాణికి వెంటనే ఫ్లాష్ బేక్ జ్ఞప్తికొచ్చింది:

కుముద్వతి ఇద్దరు పిల్లల్ని కనగానే, తను వేసెక్టమీ చేయించుకుందామనుకున్నాడు. "వద్దండీ! నేనే ట్యూబెక్టమీ చేయించుకుంటాను. డెలివరీ అయిన అయిదో రోజున చేయించుకుంటే సులువుగా అయిపోతుందని డాక్టరమ్మగారు చెప్పేరు" అని భర్తని వారించి తనని బల్ల ఎక్కకుండా చేసింది కుముద్వతి. ఆమెగాని చేయించుకుంటే – పొరుగునున్న అందమైన నిరుద్యోగ యువకుడు 'ఆంటీ ఆంటీ' అంటూ అప్పుడప్పుడు వచ్చి ఏవో కబుర్లు చెప్పి పోతూంటాడు – వాడితో అక్రమ సంబంధం పెట్టుకుంటే, ఆమె పునః తల్లి అయే ప్రమాదం లేదు. ఆ పొరుగింటి అందగాడితో విచ్చలవిడి శృంగారం నెరపవచ్చు. నేను బిల్డింగ్ ప్లాన్లు వేస్తూంటే, ఆమె ఈ ప్లాను వేసింది!" అని కురంగపాణి అను'మానం'లో పడిపోయేడు. అందుకే కూరగాయలు తెమ్మని ఈ నెపం!

సరే – దీని సంగతేమిటో ఇవాళే తేల్చేస్తాను అనుకుంటూ సంచీ మరిచిపోయినట్లు నటించి, కూరలకి బయలుదేరేడు. కుముద్వతి తలుపులు దభీమని వేసేసింది!

తోవలో సంచీ గుర్తుకొచ్చి, వెనక్కొచ్చి గుండె దడదడ కొట్టుకోగా – అడుగులు తడబడుతూ, తలుపులు కొట్టకుండా తలుపులకి చెవులు ఆన్చి వుంచాడు.

"వచ్చేను డియర్! ఆయన్ని కూరగాయలు తెమ్మనే నెపం మీద బయటికి పంపేసరికి నా తలప్రాణం తోక్కొచ్చింది. వేగం కానీ!" అంది ఓ స్త్రీ కంఠం. నిస్సందేహంగా అది కుముద్వతిదే!

గబగబా పిడికిలితో తలుపు మీద గట్టిగా ఓ గుద్దు గుద్దేడు. కుముద్వతి వీపు మీద గుద్దినంతగా అక్కసు!

కుముద్వతి తలుపు తీసింది. రేడియో నాటిక కొనసాగుతోంది!

బులుసు-జీ-ప్రకాష్


THE EPABX REVOLUTION IS ON!!!

CAN YOUR OFFICE AFFORD TO STAY BEHIND?




The leaders in Office Communication Systems have in the last 8 years brought in a revolution with the induction of Super Intelligent ULTIMATE EPABX With Hi-Tech Features like Code Locking for Extensions, Multi Line Fax Transmission, Call Waiting Facility, Local/STD Restriction, 5 party Conference, Door Phone Facility, Direct Inward Dialing etc. The ULTIMATE EPABX is a reliable, Cost Effective, Time Saver.

It is no wonder that Medium, Large Business Establishments, Small Offices, Professionals and Homes prefer the ULTIMATE in Communication.

ULTIMATE®
EPABX SYSTEMS

| Ultimate Mini-X | Ultimate Mini-X2 | Ultimate-1-308 | Ultimate-II-412 | Ultimate-III-616 | Ultimate-III-830 |
|---|---|---|---|---|---|
| 2 P & T Lines 4 Extensions | 2 P & T Lines 6 Extensions | 3 P & T Lines 8 Extensions | 4 P & T Lines 12 Extensions | 6 P & T Lines 16 Extensions | 8 P & T Lines 30 Extensions |

Manufactured by :
REAL TIME SYSTEMS PVT. LTD. New Delhi

Authorised Dealers
ADVANCED
COMMUNICATION SYSTEMS & SERVICES
14-3-6, GOVT. HOSPITAL ROAD
HANUMANPET, VIJAYAWADA-520 003
PHONE : 0866 - 77676

CONTACT :
● HYDERABAD ✆ 201987 ● VIZAG ✆ 52246
● KAKINADA ✆ 78288
● RAJAHMUNDRY ✆ 72776
● NELLORE ✆ 27244

★ SHAH ADS